RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
PRESS
రెండు తెలుగు రాష్ట్రాల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
అనుభవం ఉన్న వారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫోటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తిగల వారు వెంటనే సంప్రదించండి
మిగితా వివరాల కోసం
9391832673

RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :115 | సోమవారం ఆగస్ట్ 17, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 6 | వెల-5



# ఇన్‌స్టాలో కొత్త పోస్టు... స్నేహితులతో ప్రధాని మోదీ

- స్నేహితులతో ప్రధాని మోదీ.. ఇన్‌స్టాలో కొత్త పోస్టు
- స్నేహితులతో గడిపిన ఆహ్లాదకర క్షణాలను గుర్తుచేసుకున్న మోదీ
- తొలిసారి స్నేహితులతో ఉన్న ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్న ప్రధాని
- సాధారణ కార్యక్రమాలకు భిన్నంగా మోదీ వ్యక్తిగత ఫొటోలు వైరల్
- మోదీ పోస్టుకు నెటిజన్ల నుంచి విశేష స్పందన
- స్నేహపూర్వకంగా కనిపిస్తున్న చిత్రాలతో ప్రత్యేక ఆకర్షణ

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా మరో ఆసక్తికరమైన పోస్టును పంచుకున్నారు. తన స్నేహితులతో కలిసి ఉన్న ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ, వారితో గడిపిన ఆహ్లాదకరమైన క్షణాలను గుర్తుచేసుకున్నారు.
ప్రధాని మోదీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ ఫొటోలను అభిమానులు, అనుచరులతో పంచుకున్నారు. సాధారణంగా అధికారిక కార్యక్రమాలు, ప్రభుత్వ సమావేశాలు, విదేశీ పర్యటనలకు సంబంధించిన చిత్రాలను షేర్ చేసే మోదీ.. ఈసారి స్నేహితులతో ఉన్న ఫొటోలను పోస్ట్ చేయడం ప్రత్యేక ఆకర్షణగా మారింది.
ఈ పోస్టుకు నెటిజన్ల నుంచి స్పందన లభిస్తోంది. ప్రధాని వ్యక్తిగతంగా, స్నేహపూర్వకంగా కనిపిస్తున్న ఈ చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.



## సోనియా గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: అమిత్ షా



2లో

- సోనియా గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: అమిత్ షా
- వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించకుండా అడ్డుకున్నారని ఆరోపణ
- ఓటు బ్యాంకు రాజకీయాల కోసం జాతీయ గేయాన్ని అవమానించారని విమర్శ
- వందేమాతరాన్ని అవమానించినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ఇటువంటి చర్యలు సిగ్గుచేటని అమిత్ షా వ్యాఖ్య
- రాజస్థాన్ చిత్తోర్‌గఢ్ ర్యాలీలో కాంగ్రెస్‌పై విమర్శలు
- అమిత్ షా పర్యటనకు ముందు విద్యార్థులు, కాంగ్రెస్ నేతల అదుపు
- పేపర్ లీక్‌లు, విద్యార్థులపై దాడులపై నిరసనకు ప్రయత్నం
- అరెస్టులకు నిరసనగా పోలీస్ స్టేషన్ వద్దకు కాంగ్రెస్ కార్యకర్తలు,

## దేశ భద్రత విషయంలో రాజీ లేదు: బండి సంజయ్



దేశ భద్రత విషయంలో మోదీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్ఎస్‌జీ) శిక్షణ కేంద్రంలో గార్డ్స్ కుటుంబాల కోసం నిర్మించిన 48 గృహ సముదాయాలను ఎన్ఎస్‌జీ డైరెక్టర్ జనరల్ సంజయ్ సింఘాల్‌తో కలిసి కేంద్ర మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో అక్రమ వలసలను నిరోధించడంతోపాటు ఉగ్రవాదులు, తీవ్రవాదుల నిర్మూలనలో ఎన్ఎస్‌జీ కమాండోలు, ఇతర జవాన్ల సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. నిరంతరం సరిహద్దుల్లో దేశ భద్రతను కాపాడుతున్న జవాన్ల కుటుంబాలు సురక్షితంగా.. సౌకర్యంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. దేశ రక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని... సరిహద్దు భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నిఘా వ్యవస్థలు పనిచేస్తున్నాయని తెలిపారు.

2లో

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

## సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులతో క్యూలైన్లు కిటకిట

- రింగురోడ్డు నుంచి బాటగంగమ్మ ఆలయం వరకు భక్తుల క్యూ
- సర్వదర్శనానికి సుమారు 14 గంటల సమయం
- రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 గంటల్లో దర్శనం
- భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు అందజేత
- శనివారం శ్రీవారిని దర్శించుకున్న 90,293 మంది భక్తులు
- హుండీ కానుకలు రూ.3.81 కోట్లు
- వసతి గదుల కోసం కొనసాగుతున్న భక్తుల రద్దీ
- రింగురోడ్డులో భక్తుల రద్దీ

2లో




## జాతీయ జెండా ఎగురవేసేందుకూ జగన్‌కు తీరికలేదా?: ఎంపీ కలిశెట్టి



2లో

అమరావతి: స్వాతంత్ర్య దినోత్సవం నాడు జాతీయ జెండా ఎగురవేసేందుకూ వైకాపా అధ్యక్షుడు జగన్‌కు తీరిక లేదా? అని తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ప్రశ్నించారు.

## రైలు దిగి పట్టాలు దాటుతుండగా.. మరో రైలు ఢీకొని యువతి మృతి



2లో

రెజిమెంటల్ బజార్: తల్లిదండ్రులతో కలిసి రైలు దిగి పట్టాలు దాటుతుండగా.. మరో రైలు ఢీకొన్న ఘటనలో ఓ యువతి మృతి చెందింది.

# కేసీఆర్ సభకు రావాలి.. సూచనలివ్వాలి: సీఎం రేవంత్‌రెడ్డి

## 'ఫ్యామిలీ జస్టిస్'కు బదులు 'సోషల్ జస్టిస్' చేస్తున్నాం: సీఎం




- సెప్టెంబర్ అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ రావాలి
- కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్‌రావు సభకు రావాలని పిలుపు
- కేసీఆర్ అనుభవం, సలహాలు, సూచనలు మాకు అవసరం
- పరకాలలో రూ.484 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- 100 పడకల ఆస్పత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాల ప్రారంభం
- నిరుద్యోగులు ధర్నాలు, ర్యాలీలతో సమయం వృథా చేసుకోవద్దు
- నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తాం

పరకాల: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట కోసం అహర్నిశలు కష్టపడుతున్నానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా పరకాలలో రూ.484 కోట్లతో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వంద పడకల ఆస్పత్రితో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నామని.. కేసీఆర్ కూడా హాజరై సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. "బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై చర్చిద్దామని కేటీఆర్, హరీశ్‌రావు కోరుతున్నారు. సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నాం. కేసీఆర్‌తో పాటు వారిద్దరూ సభకు రావాలి.

2లో



2లో

## కాల్వలోకి దూసుకెళ్లిన కారు.. నలుగురు ఇంజినీరింగ్ విద్యార్థుల మృతి

తణుకు: పశ్చిమగోదావరి జిల్లాలో ఆదివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కాల్వలోకి కారు దూసుకెళ్లిన ఘటనలో నలుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతిచెందగా.. ఒకరు గల్లంతయ్యారు. వివరాల్లోకి వెళితే.. ఇరగవరం మండలం అయితంపూడి లాకుల సమీపంలో ఆదివారం ఉదయం అదుపు తప్పిన కారు నరసాపురం పంట కాలువలోకి దూసుకెళ్లింది.

## ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దన్నందుకు మామను కొట్టి చంపేశాడు!



2లో

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సోమవారం ఆగస్ట్ 17, 2026

# సంపాదకీయం

## అర్థమవుతోందా ట్రంప్.. ఒడిస్సీ సందేశం!

ఎప్పుడూ కయ్యానికి కాలుదువ్వే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల ఓ చల్లటి కబురు చెప్పారు. ఇరాన్‌తో యుద్ధం త్వరలో ముగిసిపోతుందన్నదే ఆ చక్కటి మాట! అంతర్జాతీయ సమాజం కోరుకుంటున్నదే అది కదా! ఆ యుద్ధ పరిసమాప్తినే సమస్త దేశాలూ ఆకాంక్షిస్తున్నాయి. ప్రపంచ ప్రజలూ అందుకోసమే ప్రతీక్షిస్తున్నారు. కళారూపాలు ఆ ఆరాటాన్నే వ్యక్తం చేస్తున్నాయి, ప్రతిబింబిస్తున్నాయి. ఇదిగో, ఈ మధ్యే విడుదలై ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న హాలీవుడ్ చిత్రం 'ఒడిస్సీ' కూడా మానవాళి అభిమతాన్ని చెప్పకనే చెప్పింది: యుద్ధం వద్దు, శాంతి ముఖ్యం. ఇంతకుముందు 'ఇంటర్ స్టెల్లార్', 'ఓపెన్ హైమర్' వంటి సినిమాలతో చలనచిత్ర జగత్తులో తనకంటూ ఒక విశిష్ట స్థానాన్ని సృష్టించుకున్న క్రిస్టోఫర్ నోలన్ ఈ 'ఒడిస్సీ' దర్శకుడు. మౌఖిక సంప్రదాయంలో ప్రజల నోళ్లలో నానుతున్న ఒక గ్రీక్ పుక్కిటపురాణాన్ని తన 'ఒడిస్సీ'కి కథగా నోలన్ ఎంచుకున్నాడు. అసలు నిజంగా ఉన్నాడో లేడో తెలియని ప్రాచీన గ్రీక్ వాగ్గేయకారుడు హోమర్ మూడువేల సంవత్సరాల క్రితం రాసినట్టు చెబుతున్న 'ఒడిస్సీ' అనే కావ్యం ఈ నాటి అత్యాధునిక డిజిటల్ ప్రపంచంలో ఐమాక్స్ ఫార్మాట్‌లో చలనచిత్రంగా ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇదొక కళాత్మక విచిత్రం. సౌందర్యాత్మక విచిత్రమది.

నోలన్ 'ఒడిస్సీ'లో ఉగ్రరూతలూగించే దృశ్యాలు లేవు. భయంకరమైన యుద్ధాలు లేవు. సినిమా విజయానికి సాధారణంగా కావలసిన పటాటోపం కూడా ఏమీ లేదు! అయినప్పటికీ, లేదా అందువల్లే ఈ 'ఒడిస్సీ'కి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఇందుకు ఒక కారణం అంతకుముందు తెలిసినా తెలియకపోయినా స్వభావరీత్యా కథ సార్వజనీనం కావడమే. ఆ కథ ప్రతి దేశ చరిత్రతోనూ ఎంతో కొంత ప్రాసంగికత కలిగి ఉండడం మరో కారణం. మరీ ముఖ్యంగా ఈ చిత్ర కథనంతో ప్రేక్షకులు ఏదో ఒక దశలో తమను తాము గుర్తించగలగడం! జీవితంలో చాలా సాధించేశాం అనుకున్న తర్వాత ఇంకా ఏముంది సాధించడానికి అన్న మీమాంస మొదలవుతుంది, లేదా జీవన పోరాటంలో మన చుట్టూ ఉన్న మనవాళ్లు చివరివరకూ ఉంటారని ఆశిస్తే వారంతా పరిస్థితుల ప్రాబల్యం వల్ల ఆకస్మికంగా మనకు దూరం కావచ్చు. విజయ తీరాలు దాటేసిన తర్వాత ఒంటరిగా మిగిలిపోవచ్చు, ఎటుపోవడానికీ పాలుపోని సమయంలో అనూహ్యంగా ఎవరో వచ్చి కాసింత బాసటగా నిలవచ్చు. జీవితంలో ఏదో సాధించడానికి ఎక్కడెక్కడికో ఒంటరి ప్రయాణం చేస్తుంటే ఇంటివాళ్ల పరిస్థితి జ్ఞప్తికి వచ్చి మానసికంగా అశాంతికి గురి కావచ్చు; తీరా ఇంటికి వచ్చాక మనవాళ్లకు మనమే సుదూరతీరాల నుంచి వచ్చిన అపరిచితుల్లా కనిపించవచ్చు... ఈ దశలన్నిటినీ 'ఒడిస్సీ' చిత్రంలోని కథానాయకుడు ఒడిస్సియస్ అనుభవిస్తాడు. ఇటువంటి అనుభవాలు ఆధునిక జీవితంలో సైతం మనకూ ఎదురుకావచ్చు. అటువంటి స్థితిలోనే ప్రేక్షకులు ఒడిస్సియస్‌లో తమను తాము చూసుకుంటారు. ఆ పాత్రతో తాదాత్మ్యం చెందుతారు.

హోమర్ 'ఒడిస్సీ' కథ దాదాపు అందరికీ తెలిసిందే. స్థూలంగా-- ఇథాకా రాజ్యానికి రాజు ఒడిస్సియస్. లాటరీ ద్వారా సైనికులను ఎంచుకుని యుద్ధానికి బయలుదేరుతాడు. శత్రు దుర్భేద్యమైన ట్రాయ్ (నేటి తుర్కియే దేశంలో ఉండేదని చరిత్రకారులు నిర్ధారించారు) నగరాన్ని జయించలేకపోతాడు. ట్రాయ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఒక అద్భుతవ్యూహాన్ని ఒడిస్సియస్ రూపొందిస్తాడు. దాని ప్రకారం ఒక పెద్ద కొయ్య గుర్రాన్ని తయారు చేయించి తాను సహా ముఖ్యమైన సైనికులను అందులో దాక్కోపెడతాడు. ఇదో కుతంత్రం. సముద్రం ఒడ్డున సగం మట్టిలో కూరుకుపోయినట్టున్న ఆ కొయ్య గుర్రం గురించి ట్రాయ్ సైనికులు ఆరా తీస్తారు. పోతూ పోతూ ప్రత్యర్థులు దీన్ని బహుమతిగా ఇచ్చి వెళ్లారని తమ సైనికునితోనే ఒడిస్సియస్ చెప్పిస్తాడు. అప్పటికే శత్రువులు వెన్ను చూపారన్నట్టు ఒక కథ అల్లుతారు. శత్రువు ఇచ్చింది తీసుకోవాలా, వద్దా అన్న మీమాంస తర్వాత కొయ్య గుర్రాన్ని ట్రాయ్ నగరంలోకి తాళ్లతో గుంజుకుంటూ తీసుకువెళ్తారు. ఆ కాళరాత్రి... ట్రాయ్ సైనికులు నిద్రపోతున్న సమయంలో కొయ్య గుర్రంలో దాక్కున్న ఒడిస్సియస్ బయటకు వచ్చి, ట్రాయ్ కోట తలుపులు తీయించి, తనవారిని లోపలకు రప్పిస్తాడు. ట్రాయ్‌కు వ్యతిరేకంగా యుద్ధ భేరీ మోగిస్తాడు. ఆ అధర్మయుద్ధంలో విజయం సాధిస్తాడు. ఇదంతా పదేళ్లపాటు జరిగే ఒక కథ.

ఆ తర్వాత జరిగేదే అసలు కథ. సమాజానికి, జీవితానికి, జీవికకూ ఒక నీతి ఉండాలి. అలాగే యుద్ధానికి కూడా ఒక నీతి ఉండాలి. ఈ నీతి అలిఖితం. కానీ ఒడిస్సియస్ ఇవేమీ పాటించలేదు. అధర్మ యుద్ధం చేసి, సహచరులను పోగొట్టుకుంటాడు. జీవితంలో పదేళ్లు కోల్పోతాడు. మనశ్శాంతి కరువవుతుంది. మిగిలిన కొద్దిపాటి సైనికులతో చివరికి ఇంటి ముఖం పడతాడు. మార్గమధ్యంలో ఆహారం కోసం ఆగినప్పుడు భారీ కాయం గల సముద్రుని కొడుకు ఏకాక్షి మగత నిద్రలో ఉండగా, అతని కన్ను పొడిపించి, అంధుణ్ణి చేస్తాడు. అది కూడా ముఖాముఖి పోరాటం కాదు. కుట్ర కార్యమది. పోతూ పోతూ ఒడిస్సియస్ అహంకారంతో కళ్లు మూసుకుపోయి, విజయగర్వంతో నేనెవరో తెలుసా, ఇథాకా రాజు ఒడిస్సియస్‌ని అని తన గుర్తింపు బయటపెడతాడు. కన్నుపోయిన సముద్రుని కుమారునికి ఈ మాత్రం సమాచారం చాలు, ప్రతీకారం తీర్చుకోవడానికి! తన కళ్లు పోగొట్టిన ఒడిస్సియస్ మీద పగ తీర్చుకోమని తండ్రి పొసైడన్‌ను అభ్యర్థిస్తాడు. పుట్టలో వేలు పెడితే చీమలు కుట్టవూ? మరి సముద్రుడు అంతటివాడికి ఆగ్రహం తెప్పిస్తే...?! సముద్రుడు ఆగ్రహోదగ్రుడు అవుతాడు. అతడి ఆగ్రహంతో కడలి కల్లోలమైపోతుంది. ఒడిస్సియస్‌తో పాటు ఉన్న సైనికులు శాపగ్రస్తులై తనువు చాలిస్తారు. యుద్ధనౌకలు తుత్తునియలైపోతాయి. అంతటా ప్రతికూల పరిస్థితులు. ట్రాయ్ యుద్ధానికి ముగింపు పలికి ప్రశాంతంగా ఇంటికి చేరవలసిన ఒడిస్సియస్‌కు మరో పదేళ్ల కాలం యావత్తూ మొత్తం చీకటే. ప్రకృతి ధర్మాన్ని పాటించకపోతే ఎంతటివారికైనా శిక్ష అనివార్యం. అభిజాత్యం మనిషిని వివేకశూన్యున్ని చేస్తుంది. ఒడిస్సియస్ విషయంలో జరిగింది అదే. సముద్రుని కోపానికి గురై తొలుత సహచరులను కోల్పోతాడు. పిదప తనను తానే కోల్పోతాడు. జ్ఞాపకశక్తి నశించి దారి తెన్నూ లేకుండాపోతాడు. అయితే ఆ మనిషిలో ధైర్యసాహసాలతో పాటు వివేచనా జ్ఞానమూ ఉన్నది. సంస్కారంతో పాటు లోకనీతిని అప్పుడప్పుడైనా పాటించవలసిన విధ్యుక్త ధర్మం అతన్ని వెన్నంటి నడిపిస్తుంటుంది.

మనిషి మనుగడకు పంచేంద్రియాలు ఎంత ముఖ్యమో, ఈ ప్రపంచం ప్రశాంతంగా తన మానాన తాను నడవడానికి పంచ భూతాలు అంతకంటే ఇంకా ఎక్కువ ముఖ్యమన్నది నాగరిక సమాజంలో అనుభవంలోని విషయమే. దర్శకుడు నోలన్ ఈ చిత్రం ద్వారా చెప్పిన సత్యాలు: యుద్ధ రూపంలోనో, విశృంఖల జీవన విధానం వల్లనో ప్రకృతికి తూట్లు పొడిస్తే, ఆ ప్రకృతి మౌనంగా చూస్తూ కూర్చోదు; మనిషిని మళ్లీ మంచి చెడుల తర్కం వైపు నడిపించి, విధ్వంసం నుంచి విముక్తమై నాగరికతను పునర్నిర్మించుకునేట్టు చేస్తుంది; అందుకు ఆధునిక మానవ జీవనం చాలా మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. ఈ మాటలకు పర్యాయ పదాలు అన్నట్టు నోలన్ ఇందులో ఐదు పాత్రలను తీర్చిదిద్దాడు. ఈ ఐదూ స్త్రీ పాత్రలు కావడం విశేషం. అవి పంచభూతాలకు ప్రతిరూపాలు... భూమ్యాకాశాలు, నీరు, నిప్పు, గాలి. ఒడిస్సియస్ భార్య పెనెలోప్ భూమికి ప్రతిరూపం. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా ఇరవై ఏళ్ల పాటు సహనంతో రాజ్యాన్ని నడిపిస్తుంది. అలాగే మిగిలిన పాత్రలు. భూమికి కోపం వస్తే భూకంపం పుట్టించదా? ఆకాశానికి మనిషి చిల్లు పెడితే ఏమవుతుంది? ఓజోన్ పొరకు రంధ్రం పడుతుంది. నిప్పును సరిగ్గా వాడుకుంటే జ్ఞాన దీపం వెలిగిస్తుంది. అదే విధ్వంసానికి వాడితే సర్వనాశనమే కదా. గాలి కూడా అంతే. సాధారణంగా ఉంచితే చల్లని గాలులు వీస్తాయి. లేదంటే చండప్రచండం. నోలన్ ఈ సత్యాల గురించి ఉపన్యాసాలు ఇవ్వడు, సందేశం అసలే ఇవ్వడు. కానీ సినిమా చూస్తున్న మనకు అర్థం అవుతుంది.

సాధారణంగా ఏ జానపద కథ అయినా సుఖాంతమే అవుతుంది. సినిమాలు మరింత సుఖంగా శుభం కార్డు వేయడం ఆనవాయితీ. అయితే నోలన్ 'ఒడిస్సీ' ఈ రకమైన సుఖాంతానికి భిన్నం. ఇథాకాకు ఒడిస్సియస్ తిరిగి రాక కోసం అతడి భార్య రాణి పెనెలోప్ ఎంతో ఓర్పుగా ఎదురు చూస్తుంటుంది. అత్యంత క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటుంది.. సింహాసనం మీద కూర్చోకుండానే ఇరవై ఏళ్ల పాటు రాజ్య పాలన చేస్తుంది. భర్త తన చెంత లేకపోవడంపై అమితంగా బాధపడుతుంది. తన మీద కన్నేసిన వారిని చూపులతోనే అల్లంత దూరాన ఉంచుతుంది. తీరా రాజు

## దేశ భద్రత విషయంలో రాజీ లేదు: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

ప్రధాని నాయకత్వంలో కేంద్ర హోంశాఖ మార్గదర్శకత్వంలో కేంద్ర సాయుధ పోలీసు బలగాల ఆధునికీకరణతో పాటు జవాన్ల సంక్షేమానికి ఆధునిక గృహ వసతి, వైద్య సదుపాయాలు, పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు.

## జాతీయ జెండా ఎగురవేసేందుకూ జగన్‌కు తీరికలేదా?:

మొదటి పేజీ తరువాయి

"జాతీయ జెండా ఎగురవేసేందుకూ జగన్ బద్ధకించారు. ఆస్పత్రిలో ఉన్న 84 ఏళ్ల సీతారావమ్మ జెండా పట్టుకుని దేశభక్తిని చాటారు. ఆమెను చూసి జగన్ సిగ్గుపడాలి. జాతీయ జెండా అంటే ఆయనకు ఎంత గౌరవమో నిన్నే తెలిసింది. జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు" - కలిశెట్టి అప్పలనాయుడు

"రౌడీలు, గంజాయి బ్యాచ్‌ను పరామర్శించేందుకు జగన్‌కు తీరిక ఉంటుందా? ఆయనకు అక్రమ సంపాదన అనే భావన తప్ప దేశభక్తి లేదు. జగన్‌లాంటి వ్యక్తి రాజకీయాలకు అనర్హుడు" - పంచుమర్తి అనురాధ

## రైలు దిగి పట్టాలు దాటుతుండగా.. మరో రైలు ఢీకొని యువతి మృతి

మొదటి పేజీ తరువాయి

ఈ విషాదకర ఘటన మౌలాలి రైల్వేస్టేషన్‌లో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సాయిఈశ్వర్ గౌడ్ కథనం ప్రకారం.. జనగామ జిల్లా నేరేడుమెట్లకు చెందిన ప్రకాశ్, జ్యోతి దంపతులు కొంతకాలంగా మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె మానస (20) నెల రోజుల క్రితమే నర్సు శిక్షణ పూర్తి చేసుకుంది.

కుటుంబ సభ్యులు కలిసి జనగామలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లి.. గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో తిరుగు ప్రయాణమయ్యారు. మౌలాలి రైల్వేస్టేషన్ వద్ద తల్లిదండ్రులతో కలిసి రైలు దిగిన మానస.. రెండో నంబరు ప్లాట్‌ఫాం నుంచి 1వ నంబరుకు వెళ్లేందుకు పట్టాలు దాటుతుండగా అదే సమయంలో దూసుకొచ్చిన విశాఖ- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ ఆమెను ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. జీఆర్పీ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని గాంధీ మార్చురీకి తరలించారు. రెప్పపాటులో జరిగిన ఈ విషాద ఘటనతో ఆమె తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

## అస్సాం సీఎంకు బెదిరింపు.. నిందితుడి అరెస్టు



రూ.కోటి ఇస్తే అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ(ఎఱఋఖుత్షు దీఱంఖు ఞఖుతీఖు)ను హత్య చేస్తానని సామాజిక మాధ్యమంలో బెదిరించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. గువాహటి(+బఖుష్ఠ్రఖ్ఱ)లోని ఖానాపారా వెటర్నరీ అండ్ అగ్రికల్చరల్ మైదానంలో సీఎం హిమంత బిశ్వ శర్మ శుక్రవారం మాట్లాడారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం అవుతుండగా.. లైవ్ చాట్ సెక్షన్‌లో సదరు వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు.

పార్టీ కార్యాలయంలో.. మమతా బెనర్జీ సన్నిహితుడి ఆత్మహత్య

వెంటనే అప్రమత్తమైన పోలీసులు అతడితోపాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఆ చాట్‌లో నిందితుడు పాకిస్థాన్‌కు అనుకూలంగా నినాదాలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని మొరిగావ్ జిల్లాకు చెందిన అబ్దుల్ ముతలెబ్‌గా గుర్తించారు.

## భోగాపురం విమానాశ్రయ అంతర్గత భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

విజయనగరం రూరల్: భోగాపురంలో నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఈనెల 17న విమాన సర్వీసులు ప్రారంభం కానున్న నేపథ్యంలో అరైవల్, డిపార్చర్ వద్ద వాహనాల పార్కింగ్, వీఐపీల వాహనాల పార్కింగ్, సీఐఎస్ఎఫ్ సిబ్బంది చేపడుతున్న అంతర్గత భద్రత ఏర్పాట్లను ఎస్పీ ఏఆర్.దామోదర్ పర్యవేక్షించి, అధికారులకు భద్రతాపరమైన పలు సూచనలు చేశారు. విమానాశ్రయం ప్రారంభం సందర్భంగా ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని, ప్రధాన రహదారులు, జంక్షన్లు, పార్కింగ్ ప్రాంతాల్లో అదనపు పోలీసు సిబ్బందిని మోహరించనున్నట్లు ఎస్పీ తెలిపారు. విమానాశ్రయం పరిసరాల్లో నిరంతర పెట్రోలింగ్, సీసీటీవీ పర్యవేక్షణ, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా, డాగ్ స్క్వాడ్ తనిఖీలు చేపడతామని, అత్యవసర పరిస్థితుల్లో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో తక్షణమే స్పందించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని పేర్కొన్నారు.

విమానాశ్రయం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం వైపు నుంచి వచ్చే వాహనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విమానాశ్రయ మార్గంలో బోర్డులను, స్టాపర్లను ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుంచి విమానాల్లో వచ్చేవారు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల వాహనాలు నిలిపే స్థలాలను, వీఐపీ వాహనాల పార్కింగ్ స్థలాలను పరిశీలించి, అధికారులకు ఎస్పీ ఏఆర్. దామోదర్ పలు సూచనలు చేశారు. అంతర్గత భద్రత విధులు నిర్వహించే సీఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారు నిర్వహించాల్సిన విధులు గురించి భద్రతాపరమైన సూచనలు చేశారు. ప్రయాణికుల లగేజ్‌లను, పాస్‌పోర్ట్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ప్రయాణికులు, లగేజ్ పట్ల ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందించాలన్నారు. ఎయిర్ పోర్ట్ ఆవరణలో భద్రత విధులు, ట్రాఫిక్, ఇమ్మిగ్రేషన్ విధులను నిర్వహించేందుకు త్వరలో స్థానిక పోలీసు అధికారులు, సిబ్బందిని నియమిస్తామని ఎస్పీ తెలిపారు.

అనంతరం, ఎయిర్ పోర్ట్ ఆవరణలోని వీఐపీ లాంజ్‌లను, వెయిటింగ్ లాంజ్, బ్యాగేజ్, కమాండ్ కంట్రోల్ ప్రాంతాలను పరిశీలించారు. ఎస్పీ వెంట భోగాపురం సీఐ కే.దుర్గా ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సీఐ ఏవీ లీలారావు, ట్రాఫిక్ సీఐ రాము, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## కేసీఆర్ సభకు రావాలి.. సూచనలివ్వాలి: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

కేంద్ర మంత్రిగా, సీఎంగా విధులు నిర్వహించిన కేసీఆర్ అనుభవం, సలహాలు మాకు కావాలి. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే ఆదాయం సరిపోతోంది. రోజుకు 18 గంటలు పనిచేస్తున్నాం. ఈ 32 నెలల్లో మూడు రోజులైనా సెలవు తీసుకున్నానా?

యువత ఆత్మబలిదానాలు చేసి తెలంగాణ సాధించుకున్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ కుటుంబం యువతను రెచ్చగొట్టింది. ఇటీవల తెలంగాణ భవన్‌లో చేపట్టిన రక్తదాన కార్యక్రమంలో కేటీఆర్, హరీశ్‌రావు ఒక్క చుక్క రక్తం ఇవ్వలేదు. బీఆర్ఎస్ కార్యకర్తలు రక్తం ఇస్తే.. అమ్ముకుని రూ.కోట్లు సంపాదించారు.

నిరుద్యోగుల కోసం నేనున్నా..

నిరుద్యోగులు ధర్నాలు, ర్యాలీలు చేసి సమయం వృథా చేసుకోకండి. ధర్నాల్లో పాల్గొంటే కేసులతో భవిష్యత్ నాశనమవుతుంది. నిరుద్యోగుల కోసం నేనున్నా.. మీకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తా. కేసీఆర్.. 'ఫ్యామిలీ జస్టిస్' చేస్తే.. నేను సోషల్ జస్టిస్ చేశాను. కేసీఆర్ సీఎం అయితే ఆయన కుటుంబానికే లాభం.. నేను ముఖ్యమంత్రి అయితే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది" అని రేవంత్ అన్నారు

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

మొదటి పేజీ తరువాయి

తిరుమల: శ్రీవారి సర్వదర్శనానికి భక్తుల రద్దీ ఆదివారం కూడా కొనసాగింది. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-1, నారాయణగిరి షెడ్లు నిండి రింగురోడ్డు, శిలాతోరణం నుంచి బాటగంగమ్మ ఆలయం వరకు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. భక్తులను విడతలవారీగా సర్వదర్శనం క్యూలైన్‌లోకి అనుమతిస్తున్నారు. వీరికి 14 గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. క్యూలైన్‌లోని భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, పాలను శ్రీవారి సేవకులు అందిస్తున్నారు. సర్వదర్శన క్యూలైన్లను ఎప్పటికప్పుడు తితిదే ఉన్నతాధికారులు పరిశీలించి సిబ్బందికి సూచనలు అందిస్తున్నారు. రూ.300 ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభిస్తోంది. శ్రీవారిని శనివారం 90,293 మంది భక్తులు దర్శించుకున్నారు. హుండీ కానుకలు రూ.3.81 కోట్లు లభించాయి. వసతి గదుల కోసం రద్దీ కొనసాగుతోంది. యాత్రికుల వసతి సముదాయంలో భక్తులు కిటకిటలాడుతున్నారు.

## సోనియా గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా (ఠూఎత్ ౘష్ఠ్రుప్త్ర) విమర్శలు గుప్పించారు. శనివారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించకుండా సోనియా (ౘశీఅఖు +ుఅఎష్ట్రఱ) అడ్డుకున్నారని ఆరోపించారు. ఈ ఘటనను దేశ ప్రజలందరూ కళ్లారా చూశారని పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం జాతీయ గేయాన్ని అవమానించారని మండిపడ్డారు. ఆ పార్టీని దేశ ప్రజలు ఎన్నటికీ క్షమించరని అన్నారు. వందేమాతరాన్ని (ఖుఅవ వీఠ్ఖుతీఖుఎ) అవమానించినందుకు దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు సిగ్గుచేటని విమర్శించారు. రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

**పోలీసుల అదుపులో విద్యార్థులు..**

అమిత్ షా పర్యటనకు ముందు కాంగ్రెస్ నాయకులతో పాటు పలువురు విద్యార్థులను రాజస్థాన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అమిత్‌షా ర్యాలీ నేపథ్యంలో నిరసన చేపట్టడానికి విద్యార్థులతో పాటు ఇరవై నాలుగు మంది కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించారు. పేపర్ లీక్‌లు, దిల్లీలో విద్యార్థులపై దాడులపై కేంద్రమంత్రి స్పందించాలని డిమాండ్ చేస్తూ.. నిరసన చేపట్టారు. దీంతో వారిని అక్కడి నుంచి బలవంతంగా తరలించారు. ఈ అరెస్టులకు నిరసనగా వందల మంది కాంగ్రెస్ కార్యకర్తలు, విద్యార్థులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు.

## కాల్వలోకి దూసుకెళ్లిన కారు.. నలుగురు ఇంజినీరింగ్ విద్యార్థుల మృతి

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన ఐదుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు గల్లంతయ్యారు. ఆదివారం సాయంత్రానికి నలుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరొకరి కోసం గాలిస్తున్నారు.

ఈ ప్రమాదంలో కోనసీమ జిల్లా మలికిపురం మండలం మోరికి చెందిన పోతుల లక్ష్మీభానువికాస్ (18), నాగిరెడ్డి దుష్యంత్ సాయి(18), చెరుకూరి రాజారాం చరణ్ (16), అమలాపురంలోని చాకూరుకి చెందిన నాగాబత్తుల సాయిసూర్యతేజ (19), పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు సమీపంలోని చింతపర్రుకి చెందిన వీరమల్లు సాయి వెంకటకిరణ్ (18) గల్లంతయ్యారు. ఆచంట మండలం వల్లూరుకి చెందిన మట్టా సంతోష్ ప్రాణాలతో బయటపడ్డాడు.

**కొనసాగుతున్న గాలింపు**

వీరంతా పెరవలిలో వివాహ వేడుకకు హాజరై తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురయ్యారు. పెరవలి నుంచి నరసాపురం బయలుదేరగా మార్గంమధ్యలోని ఓగిడిలో స్నేహితుడిని కలిశారు. అక్కడి నుంచి అయితంపూడి మీదుగా వెళ్తుండగా నరసాపురం వైపు తిరిగే క్రమంలో లాకుల వద్ద కారు అదుపు తప్పి ఎదుట పంట కాలువలోకి దూసుకెళ్లింది. శనివారం అర్ధరాత్రి దాటాక 2 గంటల సమయంలో వర్షం పడుతుండగా ప్రయాణ సమయంలో ఎదురుగా ఉన్న కాలువను గమనించకపోవడంతో కారు నేరుగా కాలువలోకి దూసుకెళ్లిందని స్థానికులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో కాలువలో నీటి ఉద్ధృతి ఎక్కువగా ఉండటంతో ప్రవాహ వేగానికి కారు సుమారు 100 మీటర్ల దూరం కొట్టుకుపోయింది. సంతోష్ చెట్టు కొమ్మను పట్టుకోవడంతో స్థానికులు కాపాడారు.

హుటాహుటిన పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాలింపు చర్యల్లో భాగంగా అయితంపూడి లాకుల వద్ద భానువికాస్, మరికొంతదూరంలో సాయివెంకటకిరణ్, నెగ్గిపూడి లాకుల వద్ద దుష్యంత్ సాయి, మార్టేరు సమీపంలో సాయిసూర్యతేజ మృతదేహాలు దొరికాయి. రాజారాం చరణ్ ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. చరణ్ మినహా మిగిలిన వారంతా నరసాపురంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్నారు. అందరూ 20ఏళ్లలోపు యువకులే కావడంతో ఇరు జిల్లాల్లోనూ విషాదచాయలు అలుముకున్నాయి.

## ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దన్నందుకు మామను కొట్టి చంపేశాడు!

మొదటి పేజీ తరువాయి

పూతలపట్టు: ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతుండడంతో అడ్డుచెప్పినందుకు ఆగ్రహంతో ఓ వ్యక్తి మామను కొట్టి చంపాడు. ఈ సంఘటన చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం పేట అగ్రహారంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ఓ కాలనీకి చెందిన అశోక్ (35) ఆన్‌లైన్‌లో తరచూ వీడియో గేమ్‌లు ఆడేవాడు. దీంతో మామ సుబ్రహ్మణ్యం (65) మందలించారు. ఆగ్రహానికి గురైన అశోక్.. ఒక్కసారిగా మామపై పిడిగుద్దులతో దాడి చేశాడు. ఆ దెబ్బలకు తాళలేక సుబ్రహ్మణ్యం అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతడి కోసం గాలింపు చేపట్టినట్లు సీఐ తిమ్మయ్య తెలిపారు.

# కేసీఆర్ ఓ అపర భగీరథుడిలా ఇంటింటికి తాగునీళ్లు అందించారు

**●మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి**

హైదరాబాద్ ఆగస్టు 16 జన తెలంగాణ
సంగారెడ్డి లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఖండిస్తున్నాం అని
..స్వాతంత్ర దినోత్సవం నాడు కూడా రేవంత్ రెడ్డి అబద్దాలు మాట్లాడారు
..ప్రజాధనం తో సభలు పెట్టి కేసీఆర్ ,హరీష్ రావు లను సీఎం విమర్శి స్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు
..కేసీఆర్ ఓ అపర భగీరథుడిలా ఇంటింటికి తాగునీళ్లు అందించారు
..రేవంత్ రెడ్డి కి ఓ విధానమే లేదనీ
..బూతులు తప్ప రాష్ట్రానికి ఉపయోగపడే పని ఒక్కటీ లేదు
...రేషన్ కార్డుల పై గొప్పలు చెప్పుకుంటున్నారనీ
..బీ ఆర్ ఎస్ హయం లో ఆరు లక్షల 47 వేల రేషన్ కార్డులిచ్చారు అని ఉత్తమ్ శాసన మండలి లో చెప్పారు
..రేషన్ కార్డులపై మీ ఫోటో లు ఎందుకు ?
...సన్న బియ్యం మీ గొప్ప కాదు
..సన్న బియ్యానికి బ్రాండ్ అంబాసిడర్ కేసీఆర్ అని
..సన్న బియ్యం పంపిణీ చేయడం మొదలు పెట్టింది కేసీఆర్ యే
...వ్యవసాయ కరెంటు 12 గంటలు కూడా ఇవ్వడం లేదని అధికారులే చెబుతున్నారు
..రైతుల ను కంటిమీద కునుకు లేకుండా ఇబ్బంది పెడుతున్న రేవంత్ రెడ్డి వ్యవసాయాన్ని పండగ చేశామని చెప్పడం హాస్యాస్పదం అని విమర్శించారు
...రైతు రుణమాఫీ ని చెప్పినట్టు చేయలేదు
..కేసీఆర్ రెండేళ్లలో ఇచ్చిన రైతు బంధు కన్నా రేవంత్ రైతు భరోసా నిధులే తక్కువ అని పేర్కొన్నారు
..బోనస్ ను బోగస్ గా మార్చి గొప్పలు చెప్పుకుంటున్నారు
..యూరియా యాప్ తో రైతుల కష్టాలు పెరిగాయన్నారు
..యాప్ తెచ్చిన్నందుకు రైతులు సంతోషంగా ఉన్నారా ?
..నిరుద్యోగ యువత ను సీ ఎం మోసం చేశారనీ



..2 లక్షల ఉద్యోగాలు ఏవీ ?నిరుద్యోగ భృతి ఏదీ ?
..రాజీవ్ యువవికాసం ఏమైంది ?
..హక్కుల గురించి నిరుద్యోగులు అడిగితే నిర్బంధిస్తున్నారు
...స్కాలర్ షిప్ లు ,ఫీ రీ ఇంబర్స్ మెంట్ పై సీఎం మాట తప్పారనీ తెలిపారు
..సిగాచీ పరిశ్రమ లో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున ఇస్తామని చెప్పి దాన్ని కూడా సీఎం నిలుపుకోలేక పోయారు
..మాటకు కట్టుబడని సీఎం మాట ఇస్తే తప్పేది లేదని అబద్దాలు చెబుతున్నారు
..రోడ్లు పాడయినా రిపేర్లు చేసే పరిస్థితి లేదనీ అన్నారు
...సంగారెడ్డి కి సీఎం వచ్చి వ్యక్తిగత విమర్శలు చేసిపోయారు ..ఒక్క పైసా కూడా ఇవ్వలేదనీ గుర్తు చేశారు
..సింగూరు ను ఎండబెట్టిన ఘనత సీఎం రేవంత్ దే
..కల్యాణ లక్ష్మి పథకాన్ని ఎత్తి వేసే కుట్ర చేస్తున్నారు
..సీఎం హరీష్ రావు పై క్షుద్ర పూజల ఆరోణలు చేస్తున్నారనీ ధ్వజమెత్తారు
..ఈ నవీన యుగం లో కూడా సీఎం రేవంత్ రాతి యుగం లో ఉన్నట్టు మాట్లాడుతున్నారు
..క్షుద్ర పూజలు చేసే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారా ?
..సీఎం హోదా లో ఉండి ఆ పిచ్చి మాటలు ఏందీ అని ప్రజలు చర్చించుకుంటున్నారు
..రేవంత్ రెడ్డి ఇట్లా మాట్లాడితే మెదక్ జిల్లాలో కాంగ్రెస్ కు వచ్చిన మూడు సీట్లు కూడా రావు అని
...ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్నందుకే హరీష్ రావు ,కే టీ ఆర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు
..రేవంత్ రెడ్డి ఎంత నీచపు ఆరోపణలు చేసినా ప్రజల మద్దతు బీ ఆర్ ఎస్ కే ఉంది
..మహిళలకు ఒక్క చీర ఇచ్చి అదే పనిగా పాల పిట్ట ల్లా కనిపిస్తున్నారని సీఎం మహిళలను అవమాన పరుస్తున్నారు
..కాంగ్రెస్ మీటింగ్ లకు వచ్చేనందుకే ఒకే రంగు చీరలు ఇచ్చినట్టు ఉందన్నారు
..మిషన్ భగీరథ ను నిర్వీర్యం చేశారు
...చెప్పినవేవి సీఎం అమలు చేయడం లేదు
..కాంగ్రెస్ ఎమ్మెల్యే లేక పోతే నిధులు ఇవ్వనని సీఎం చెప్పకనే చెప్పారనీ
...ఇందిరమ్మ ఇండ్లకు బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదు ?
..మీ ఎమ్మెల్యేలే మీ పాలనను తప్పుబడుతున్నారు .ముందు వాళ్లకు సమాధానం చెప్పండి సీఎం గారూ ?
...రేవంత్ రెడ్డి ఎన్ని డై వెర్షన్ రాజకీయాలు చేసినా వచ్చే ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ గెలుపును అడ్డుకోలేరన్నారు
.....మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ...
...రేవంత్ రెడ్డి సీఎమ్మా ?మంత్రగాడా ?
...కేసీఆర్ ను పశుపతి లాగా ఫార్మ్ హౌజ్ లో బంధించానని ఇదే రేవంత్ రెడ్డి అన్నారు
...ఏ క్షుద్ర విద్యను నేర్చుకుని రేవంత్ రెడ్డి బంధించారో తెలపాలి
..పీసీసీ అధ్యక్షుడి హోదా లో రేవంత్ రెడ్డి హరీష్ రావు తిరిగిన గుడులే తిరిగారనీ తెలిపారు
..రేవంత్ రెడ్డి క్షుద్ర పూజలు చేసి సీఎం అయ్యారని మేము అన్నామా ?
..రేవంత్ రెడ్డి అప్పుడు అందరికీ చెప్పే గుడులు తిరిగారా ?
..రేవంత్ రెడ్డి అసోం కామాఖ్య గుడి కి ఎందుకు వెళ్లారో అందరికీ తెలుసనీ
...ఇక నుంచి గుడులకు పోయేది రేవంత్ రెడ్డి కి చెబితే ప్రోటో కాల్ ,బందోబస్తు ఇస్తారా ?
..ఇంకెన్నాళ్లు ఈ డై వర్షన్ రాజకీయాలు రేవంత్ రెడ్డి ?
..ప్రజలకు రేవంత్ రెడ్డి రంగులన్నీ తెలిసిపోయాయి
..ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని తెలిసి రేవంత్ రెడ్డి పిచ్చి విమర్శలు చేసి ప్రతిపక్ష నేతలను టార్గెట్ చేస్తున్నారనీ
..రాష్ట్రం లో కరువును ఎలా ఎదుర్కోవాలో ఆలోచించకుండా క్షుద్ర పూజలు అంటూ కల్లిబొల్లి మాటలు చెబుతున్నారనీ విమర్శించారు
...సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు పై సంగారెడ్డి లో ఎందుకు మాట్లాడలేదు ?
...నిత్యం ప్రజల్లో ఉండే హరీష్ రావు ను పిచ్చి ఆరోపణలతో దెబ్బతీయాలని రేవంత్ రెడ్డి చూస్తున్నారు ..కానీ ఎన్నటికీ సఫలం కాలేరన్నారు
...ఎమ్మెల్యే మాణిక్ రావు .,..
..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇది ఏ ఐ యుగమని మరుస్తున్నారన్నారు
...రాష్ట్రాన్ని రాతియుగం వైపు తీసుకెళ్లేందుకే రేవంత్ క్షుద్ర పూజలంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారనీ
..ప్రజలు అన్నీ అర్థం చేసుకునే కాలం ఇది
..రేవంత్ చెప్పిందంతా జోకర్ మాటల్లా ఉంది
...హరీష్ రావు ప్రజా సమస్యల గురించి అడుగుతుంటే రేవంత్ రెడ్డి ఓర్వలేక పోతున్నారు
..బట్ట గాల్చి మీదేస్తే అబద్దం నిజం కాదనీ మండిపడ్డారు
..జహీరాబాద్ కు గతం లో ఎన్నో హామీలిచ్చి మాట తప్పిన వ్యక్తి రేవంత్ రెడ్డి
...రేవంత్ రెడ్డి మాటలను ఎవ్వరూ విశ్వసించడం లేదు
..జగ్గారెడ్డి మాజీ ఎమ్మెల్యే ..అందరి ముందు ఆయన్ను సిగ్గులేనోడా అనొచ్చా ? అని
...కాంగ్రెస్ లో టిక్కెట్లు రాహుల్ గాంధీ ఇస్తారని రేవంత్ రెడ్డి చెబుతున్నారనీ
..మరి ఖర్గే ఏఐసీసీ అధ్యక్షుడు గా ఎందుకు ఉన్నట్టు ?
...ఖర్గే దళితుడనే రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారా ?
..రేవంత్ రెడ్డి సీఎం నని మరచి ఇంకా పీసీసీ అధ్యక్షుడిలాగే మాట్లాడుతున్నారు
..సీఎం తన అన్నదమ్ములనే చూసుకుంటున్నారు తప్ప .నిరుద్యోగులను పట్టించుకోవడం లేదన్నారు
..అందర్నీ వంచించిన రేవంత్ రెడ్డి కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం తథ్యం
...ఎమ్మెల్యే చింతా ప్రభాకర్....
...రేవంత్ రెడ్డి రాష్ట్రానికి చీడ,పీడ లాంటి వారు
...సంగారెడ్డి మీటింగ్ కాంగ్రెస్ సభలా జరిగిందనీ
...సంగారెడ్డి ఎమ్మెల్యేగా నాకు కనీస సమాచారం లేదన్నారు
...నన్ను మాత్రమే కాదు సంగారెడ్డి ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి అవమానించారు
...సంగారెడ్డి గడ్డపై అడుగు పెట్టే హక్కు రేవంత్ రెడ్డికి లేదనీ స్పష్టం చేశారు
సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డిలో బజారు భాష మాట్లాడారు
...సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టులు చేశారు
...సీఎం క్షుద్ర పూజల డ్రామాకు తెరలేపారనీ
...;సీఎం పదవిలో ఉండి మూఢ నమ్మకాల గురించి మాట్లాడుతున్నారు
సంగారెడ్డిలో ఓడిపోయిన ఎమ్మెల్యేను పక్కన పెట్టుకుని ఎన్నికల ప్రచారంలో మాట్లాడినట్లు రేవంత్ రెడ్డి వ్యవహారం ఉంది
...జగ్గారెడ్డి ఇంద్రుడు,చంద్రుడు అయితే సంగారెడ్డి ప్రజలు ఎందుకు ఓడిస్తారన్నారు
...సంగారెడ్డిలో జగ్గారెడ్డి భూ కబ్జాలకు పాల్పడుతున్నారులి
..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రోజులు ఉంటుందో తెలియదు
...స్మార్ట్ కార్డులపై సీఎం,మంత్రి ఫోటోలు ఎందుకు అని తెలిపారు

# సనాతన ధర్మ పరిరక్షణ, ప్రాచీన ఆలయాల పూర్వవైభవమే కూటమి ధ్యేయం





**దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**
**ఆత్మకూరులో శ్రీ అలగనాథ స్వామి కళ్యాణ మండపం వైభవంగా ప్రారంభం**
**కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో ఆత్మకూరులో ఆశ్రమ పాఠశాల ఏర్పాటుకు కృషి**
**ఆగమ శాస్త్ర పరిరక్షణకు ప్రత్యేక చర్యలు**

**ఆత్మకూరు, ఆగస్టు 16**
రాష్ట్రంలో సనాతన ధర్మశీ, ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షణతో పాటు చారిత్రక ఆలయాల పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం లో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.ఆదివారం ఉదయం ఆత్మకూరులో చారిత్రాత్మక నేపథ్యం గల శ్రీ అలగనాథ స్వామివారి ఆలయంలో రూ.80 లక్షల దేవాదాయ శాఖ నిధులతో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని మంత్రి వైభవంగా ప్రారంభించారు.
తొలుత ఆలయానికి విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఆలయ మర్యాదలతో అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆలయాల్లో నిత్య ధూపదీప నైవేద్యాలు కొనసాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఆలయాల్లో నిత్య దీపం పెట్టే వారు లేకపోవడం, నైవేద్యాలు సమర్పించేందుకు అవసరమైన వనరులు లేకపోవడం వల్ల అనేక ఆలయాల్లో ఆగమ సంప్రదాయాలు సక్రమంగా కొనసాగడం లేదని పేర్కొన్నారు. ప్రతి ఆలయంలో కనీసం దీపం వెలిగించి, మంత్రోచ్చారణ చేయగలిగిన వ్యక్తి అందుబాటులో ఉంటే ఆలయాలకు తిరిగి పవిత్రత చేకూరుతుందని ప్రభుత్వం భావించిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలోనే ధూపదీప నైవేద్య పథకంపై ఆలోచన చేశారని తెలిపారు. అర్చకులు, వేద పండితులు లేని ప్రాంతాల్లో స్థానికంగా ఉన్న పాఠశాల ఉపాధ్యాయులు, బ్రాహ్మణ కుటుంబాలు లేదా మహిళలు కూడా ఆలయంలో దీపం వెలిగించి పూజలు నిర్వహించేలా ప్రోత్సహించేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం సుమారు 6,800 ఆలయాలకు ధూపదీప నైవేద్య పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో ఆత్మకూరు నియోజకవర్గంలోని 135 దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం కింద సుమారు రూ.1.62 కోట్లను ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. శ్రీ అలగనాథ స్వామివారి ఆలయాన్ని కూడా ఈ పథకంలో చేర్చామని తెలిపారు.
. ముఖ్యమంత్రి సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 5,000 భజన మందిరాలను నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇందుకోసం టీటీడీ నిధులను వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కాలనీలు, చెంచు గూడేలు, అటవీ ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో కనీసం 15 మంది ప్రజలు ఉండి ఆలయం కావాలని కోరితే అక్కడ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. రూ.20 లక్షలు, రూ.30 లక్షలు, రూ.40 లక్షల చొప్పున మూడు కేటగిరీల్లో ఆలయాల నిర్మాణానికి నిధులు అందిస్తున్నామని చెప్పారు.
ఆత్మకూరు నియోజకవర్గంలో కొత్తగా 110 భజన మందిరాలు మంజూరు చేశామని, ఒక్కో ఆలయానికి సుమారు రూ.40 లక్షల చొప్పున మొత్తం రూ.40.20 కోట్ల నిధులతో నిర్మాణ పనులు చేపట్టామని మంత్రి తెలిపారు. ఆలయం లేని ప్రాంతాల్లో చెట్ల కింద, చిన్న గూళ్లలో స్థానిక ప్రజలు తమకు సాధ్యమైన రీతిలో పూజలు నిర్వహించుకుంటున్న పరిస్థితులను తాను స్వయంగా గమనించానని చెప్పారు. అటువంటి చిన్న ఆలయాలను కూడా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మొదటి విడతలో ఆత్మకూరు నియోజకవర్గానికి 77 ఆలయాలను మంజూరు చేశామని, ఒక్కో ఆలయానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.3.85 కోట్లను కేటాయించి మరమ్మతులు, రంగులు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం ఆయా ఆలయాల్లో నిత్య పూజలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆలయాల మూల నిర్మాణాలు దెబ్బతినకుండా పురావస్తు శాఖ నిపుణుల సహకారంతో శాస్త్రీయ పద్ధతుల్లో పునరుద్ధరణ పనులు చేపడతామని చెప్పారు. సోమశిల సోమేశ్వరాలయం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, జిల్లాలోని సంగమేశ్వరాలయాన్ని పూర్వ వైభవానికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉదయగిరి ప్రాంతంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయానికి కూడా త్వరలోనే కేంద్ర పురావస్తు శాఖ అధికారులను తీసుకొచ్చి అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. నగ్రవాడ వెంకమాంబ పేరంటాలు దేవాలయ పరిసరాలను కూడా సమగ్రంగా అభివృద్ధి చేసి భక్తులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు.
. పిల్లల్లో క్రమశిక్షణ, సంస్కారం, నైతిక విలువలను పెంపొందించేందుకు కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో ఆత్మకూరు పరిధిలో ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం నియోజకవర్గంలో అనువైన ప్రాంతంలో ఐదు ఎకరాల భూమిని సేకరించి మఠం నిర్మాణానికి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆదిశంకరాచార్యులు స్థాపించిన శృంగేరి పీఠంతో పాటు కంచి కామకోటి పీఠం దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పీఠాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల ద్వారా వైదిక సూత్రాలు, నైతిక విలువలు, సంస్కారవంతమైన జీవన విధానాన్ని బోధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.శ్రీ అలగనాథ స్వామివారి కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.80 లక్షల దేవాదాయ శాఖ నిధులు ఖర్చు చేసి పూర్తి చేశామని మంత్రి తెలిపారు. ప్రతి నెల శ్రవణ నక్షత్రం రోజున స్వామివారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించుకునేందుకు భక్తులకు ఈ మండపం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. స్థానిక పేద, మధ్యతరగతి ప్రజలు తక్కువ ఖర్చుతో శుభకార్యాలు నిర్వహించుకునేందుకు కూడా ఈ కళ్యాణ మండపం ఉపయోగపడుతుందని తెలిపారు.క్రీస్తుశకం 1247లో తెలుగు చోళ రాజులచే నిర్మించబడిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అలగనాథ స్వామివారి ఆలయం ఆత్మకూరు ప్రాంత ఆధ్యాత్మిక, చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిందని మంత్రి తెలిపారు. కాలక్రమేణా శిథిలావస్థకు చేరిన ఆలయాన్ని గ్రామ ప్రజలు, దాతలు, భక్తుల సహకారంతో పునరుద్ధరించి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన కమిటీ సభ్యులు, దాతలు, భక్తులకు మంత్రి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గిరినాయుడు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఆనం కుమార్తె కైవల్యా రెడ్డి, సోమశిల ప్రాజెక్టు డైరెక్టర్ కేశవ చౌదరి, నిత్య అన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, 20వ వార్డు ఎక్స్ కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు శేషారెడ్డి, ఎండోమెంట్ అధికారులు,కమిటీ సభ్యులు , భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బృహత్తర కార్యక్రమానికి నాంది పలికిన..
## కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం..

**-- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే**



జూబ్లీహిల్స్ ఆగస్టు 16 జన తెలంగాణ
బంజారాహిల్స్ రోడ్ నంబర్--10లోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో నిర్వహించిన లిస్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ పాల్గొన్నారు..
ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లాకు సంబంధించి 1,200 స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు..
స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారికి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు..
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మాట్లాడుతూ..
కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందని, చెప్పిందే చేసి చూపిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు..
రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలకు ఒక కోటి ఐదు లక్షల కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందించేందుకు ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు..
రేషన్ కార్డుల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మరింత భరోసా కల్పించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు..
పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ పేర్కొన్నారు..
ఈ కార్యక్రమంలో మంత్రులు అజారుద్దీన్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఎమ్మెల్సీ కోదండరాం గారు, కోటా నీలిమ పౌరసరఫరాల శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

## భాష, యాసతో సంబంధం లేకుండా ఎమోషన్స్‌తో తీసిన ఈ చిత్రం అందరికీ కనెక్ట్ అవుతుంది - 'అమీర్ లోగ్' హీరోలు వీజ హరి, మనోజ్, శశిధర్




**జన తెలంగాణ సినిమా**

'అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై మాధవి రెడ్డి సోమ నిర్మించిన ఈ మూవీకి రమణా రెడ్డి సోమ దర్శకత్వం వహించారు. ఈ సినిమాకి మనోహర్ రెడ్డి మంచురి సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రంలో వీజ హరి, మనోజ్, శశిధర్ ప్రధాన పాత్రల్లో నటించగా.. వేధా జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయోగి కీలక పాత్రలు పోషించారు. రానా దగ్గుబాటి సంస్థ 'స్పిరిట్ మీడియా' ఈ మూవీని తెలుగులో ఆగస్ట్ 21న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోంది. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా ప్రధాన పాత్రధారులు వీజ హరి, మనోజ్, శశిధర్ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. వారు చెప్పిన సంగతులివే..

'అమీర్ లోగ్' ఎంతో నేచురల్‌గా ఉంటుంది. సినిమాని చూసినట్టుగా ఉండదు. హైదరబాద్ బస్తీలోకి వెళ్లినట్టుగా, ఆ బస్తీల్లో జీవిస్తున్నట్టుగా అనిపిస్తుంది. మా డైరెక్టర్ గారి అత్తగారి ఇల్లు, ఆ బస్తీలోనే షూటింగ్ చేశాం. అక్కడి వాళ్లంతా మా అందరినీ ఎంతో కేరింగ్‌గా చూసుకున్నారు.

సింక్ సౌండ్‌లో ఈ మూవీని చేశాం. అందుకే ఏ చిన్న డిస్టర్బెన్స్ వచ్చినా షూటింగ్ ఆపేవాళ్లం. పైనా విమానం వెళ్లినా, ఏసీ సౌండ్ వచ్చినా కూడా ఆపేవాళ్లం. రోడ్ల మీద తీసిన సీన్లకు మాత్రమే డబ్బింగ్ చెప్పాం. అది కూడా దాదాపు ఐదు శాతం మాత్రమే ఉంటుంది.

మేం బస్తీల్లోనే పెరిగాం. తెలంగాణ యాస, బస్తీ లైఫ్ కథ అవ్వడంతో మాకు చాలా సులభంగా మారింది. మా పాత్రలు రియల్ లైఫ్ కారెక్టర్స్‌కి దగ్గరగా అనిపించాయి. రమణ అన్న ఎంతో నేచురల్‌గా, ఎంతో సింపుల్‌గా సినిమాని తీశారు.

'అమీర్ లోగ్' చిత్రంలో బిర్యానీ అనేదే మెయిన్ పాయింట్. ఆ బిర్యానీ చుట్టూనే మా పాత్రలు తిరుగుతాయి. అది ఏంటి అన్నది సినిమా చూస్తేనే తెలుస్తుంది. ఫస్ట్ హాఫ్‌ని చూస్తే బిర్యానీ వాసన వస్తుంది. సెకండాఫ్‌లో బిర్యానీ టేస్ట్ తెలుస్తుంది. క్లైమాక్స్‌కి కడుపు నిండినట్టు అనిపిస్తుంది.

షూటింగ్‌లోనే ఓ క్లౌడ్ కిచెన్ ప్రారంభించాం. అక్కడ వండిన వంటలే అందరం తిన్నాం. మాకు సీన్స్ లేకపోతే కిచెన్‌కి వెళ్లి పని చేసేవాళ్లం. మాకు వంట వండటం కూడా అలవాటు అయింది.

తెరపై మేం ముగ్గురం ఎక్కువగా కనిపించినా.. మా సినిమాలో మహిళా పాత్రలే కీలకంగా ఉంటాయి. అమ్మానాన్నలు, అక్క, అన్న, వదిన, పక్కింటి పాత్రలు ఇలా అన్ని కూడా సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఉంటుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా, అందరికీ రిలేట్ అయ్యేలా ఉంటుంది. మా సినిమా అంతా కూడీ ఫీమేల్ సెంట్రిక్‌గా ఉంటుంది.

'అమీర్ లోగ్' అవుట్ పుట్ చూశారు కాబట్టే మా దర్శకుడు రమణన్న గారు అంత కూల్‌గా ఉంటున్నారు. అనుకున్నది అనుకున్నట్టుగా తీయగలిగారు. సినిమా చూశాక మా అందరికీ ఎంతో కాన్ఫిడెంట్ వచ్చింది. మంచి ప్రొడక్ట్ మా చేతుల్లో ఉంది. దాన్ని ఇలా ప్రమోట్ చేసుకుంటున్నాం.

రానా గారి టీం మా సినిమాని చూసింది. హైదరాబాద్‌లో ముందు ఫోకస్ పెట్టండి. ఆ తర్వాత అన్ని ఏరియాల్లో కవర్ చేయండని రానా గారు చెప్పారు. త్వరలోనే ఆయన కూడా సినిమాని చూస్తారు.

మా సినిమాలోని ఎమోషన్‌ను స్మరణ్ మ్యూజిక్ మరో స్థాయికి తీసుకు వెళ్లింది. ఆయన పాటలే ఈ చిత్రానికి ప్రాణం. ఆయన ఇచ్చిన మ్యూజిక్, ఆర్ఆర్‌తో సినిమా నెక్స్ట్ లెవెల్‌కి వెళ్లింది.

రెగ్యులర్ తెలుగు సినిమాల్లో ఉండేలా కాకుండా ఇందులో హిందీ ఎక్కువగా ఉంటుంది. తెలంగాణ, హైదరాబాద్ అంటే తెలీకుండానే కొన్ని పదాల్లో హిందీ, ఉర్దూ వచ్చేస్తుంది. మరీ హై లెవెల్లో కాకుండా సాధారణ జనాలకు అర్థమయ్యేలానే భాషను వాడాం. ఇక్కడి భాషకి, యాసకి అడ్రెస్‌లా మా 'అమీర్ లోగ్' సినిమా ఉంటుంది. భాష, యాసతో సంబంధం లేకుండా ఎమోషన్స్‌తో తీసిన ఈ చిత్రం అందరికీ కనెక్ట్ అవుతుంది.

## ప్రముఖ దర్శకుడు క్రిష్, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్ర బోస్ సంయుక్తంగా విడుదల చేసిన" ధర్మస్థల నియోజకవర్గం" చిత్రంలోని 'ధర్మో రక్షతి రక్షితః' పాట



'ధర్మస్థల నియోజకవర్గం' చిత్రంలోని 'ధర్మో రక్షతి రక్షితః ' పాటను ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి , ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్ర బోస్ సంయుక్తంగా నేడు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

సినిమా కథాంశానికి అనుగుణంగా రూపొందించిన ఈ పాట ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉందని చిత్ర బృందం తెలిపింది

ధర్మో రక్షతి రక్షితః. పాట విడుదల కార్యక్రమంలో చిత్ర దర్శకులు జై జ్ఞాన ప్రభ తోట, చిత్ర నిర్మాత మెరుం భాస్కర్ సంగీత దర్శకుడు యేలెంధర్ , సినిమాటో గ్రాఫర్ వెంకట్ హనుమ, లతో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొని, సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు జై జ్ఞాన ప్రభ తోట మాట్లాడుతూ

ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి చేతుల మీదుగా మా సినిమా పాట విడుదల కావడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. అలాగే మా ప్రతి అడుగులోనూ చంద్రబోస్ గారు వెన్నంటి ఉండి మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నందుకు ఆయనకు నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. 'ధర్మస్థల నియోజకవర్గం' చిత్రశీ త్వరలో ముందుకు రానుందని,ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు జై జ్ఞాన తోట ప్రభ.

నటరాజ, రాయంచ కొక్కుర, సుమన్, సాయికుమార్, రాజీవ్ కనకాల , రాజా రవీంద్ర, శివకుమార్ రామచంద్ర వారపు,వితిక షేరు, వరుణ్ సందేశ్, కస్తూరి, హారిక, కాలకేయ ప్రభాకర్, షఫీ, ఛత్ర పతి శేఖర్ ఐ డ్రీమ్ అంజలి, సత్య ప్రకాశ్ తదితరులు నటించారు.

టెక్నికల్ టీమ్
బ్యానర్: మూవింగ్ డ్రీమ్స్
సాహిత్యం: చంద్రబోస్
గానం: సాయి చరణ్
ఛాయాగ్రహణం: వెంకట హనుమ
ఫైట్స్: నందు మాస్టర్
మాటలు: అస్లాం
ఎడిటింగ్: సాయిబాబు తలారి
సంగీతం; మహా వీర్ యేలెంధర్
కళ: భార్గవచారి నౌండ్ల
పీఆర్వో: బి. వీరబాబు
నిర్మాత: మేరుశీ భాస్కర్
దర్శకత్వం: జై జ్ఞాన ప్రభ తోట

## ఎం బి ప్రొడక్షన్ హౌస్ బ్యానర్ మీద రాజేష్ నాయుడు దర్శకత్వంలో బిచ్చు నాయక్ నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం.1 '2కె లవర్స్' పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం



**జన తెలంగాణ సినిమా**

ఎం బి ప్రొడక్షన్ హౌస్ బ్యానర్ మీద రాజేష్ నాయుడు దర్శకత్వంలో బిచ్చు నాయక్ నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం.1 '2కె లవర్స్' (రాశీబశ్రీ శీట రాశీజవ) పూజా కార్యక్రమాలు ఆదివారం నాడు దైవ సన్నిధానం లో ఘనంగా జరిగాయి. ఈ సినిమాలో మోహిత్ పెడాడ, శృతి శంకర్, సాయి కుమార్, తనికెళ్ల భరణి, ప్రణీత్ రెడ్డి, సప్తగిరి, రచ్చ రవి, మొట్టా రాజేంద్రన్, రమ్య పొందూరి, సూర్య, శివన్నారాయణ, ఆమని తదితరులు ముఖ్య పాత్రలను పోషించబోతున్నారు. ఈ మూవీకి రసూల్ భాయ్ కథను అందించారు. ఈ చిత్ర ప్రారంభోత్సవానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, తనికెళ్ల భరణి, వీఎన్ ఆదిత్య ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముహూర్తపు సన్నివేశానికి వీఎన్ ఆదిత్య క్లాప్ కొట్టగా, మణిశర్మ గౌరవ దర్శకత్వం వహించారు. తనికెళ్ల భరణి స్క్రిప్ట్ అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం..దర్శకుడు రాజేష్ నాయుడు మాట్లాడుతూ .. 'రసూల్ గారు అద్భుతమైన కథను ఇచ్చారు. తెలంగాణ నేపథ్యంలో సాగే అందమైన ప్రేమ కథతో పాటు, ఎమోషన్స్‌తో సినిమాని రూపొందిస్తున్నాం. ఆద్యంతం వినోదభరితంగా మూవీ ఉంటుంది. మా చిత్ర ప్రారంభోత్సవానికి వచ్చిన మణిశర్మ గారికి, తనికెళ్ల భరణి గారికి, వీఎన్ ఆదిత్య గారికి ధన్యవాదాలు. నాకు ఈ అవకాశం ఇచ్చిన మా నిర్మాత బిచ్చు నాయక్ గారికి, రసూల్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

నిర్మాత బిచ్చు నాయక్ మాట్లాడుతూ .. 'ఈ రోజు మా ఎం.బి. ప్రొడక్షన్స్ హౌస్ ప్రారంభించడం ఆనందంగా ఉంది. రసూల్ మంచి కథను అందించారు. రాజేష్ గారు సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. తెలంగాణ యాసలో ఇది వరకు చూడని ప్రేమ కథ, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో సినిమా ఉండబోతోంది. థియేటర్ నుంచి ఇంటికి వెళ్లినా కూడా వెంటాడేలా మా సినిమాలోని కథ ఉంటుంది. అందరినీ హత్తుకునేలా మా మూవీ ఉంటుంది' అని అన్నారు.

రచయిత రసూల్ మాట్లాడుతూ .. "ఎం.బి. ప్రొడక్షన్స్‌లో తెరకెక్కించబోతోన్న ఈ '2కె లవర్స్' ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మేం తీయబోతోన్న ఈ ప్రేమ కథను అందరూ ఆదరిస్తారు. ఇందులోని కథ అందరినీ వెంటాడుతుంది. మా చిత్రంలో ప్రేమ, రోదన, ఆవేదన, బంధాలు, అనుబంధాలు, హాస్యం ఇలా అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి' అని అన్నారు.

హీరో మోహిత్ మాట్లాడుతూ .. 'ఎంబి ప్రొడక్షన్స్‌లో వస్తున్న ఈ '2కె లవర్స్' చిత్రంలో నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఇదొక కొత్త ప్రేమ కథ. రెగ్యులర్ సినిమాల్లా మాత్రం ఉండదు. ఇంత మంచి చిత్రంలో అవకాశం ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.

హీరోయిన్ శృతి శంకర్ మాట్లాడుతూ .. 'ఎంబి ప్రొడక్షన్స్‌లో వస్తున్న ఈ '2కె లవర్స్'లో ఎంతో ఎమోషన్ ఉంటుంది. కథ విన్న వెంటనే ఏడ్చేశాను. మా సినిమాలో ఎమోషన్‌తో పాటుగా కామెడీ కూడా కావాల్సినంత ఉంటుంది' అని అన్నారు.

నటుడు ప్రణీత్ మాట్లాడుతూ .. "2కె లవర్స్' చిత్రంలో నా పాత్ర కొత్తగా ఉంటుంది. నాకు అవకాశం ఇచ్చిన టీంకు థాంక్స్' అని అన్నారు.

తారాగణం : మోహిత్ పెడాడ, శృతి శంకర్, సాయి కుమార్, తనికెళ్ల భరణి, ప్రణీత్ రెడ్డి, సప్తగిరి, రచ్చ రవి, మొట్టా రాజేంద్రన్, రమ్య పొందూరి, సూర్య, శివన్నారాయణ, ఆమని తదితరులు

సాంకేతిక సిబ్బంది:
దర్శకుడు: రాజేష్ నాయుడు
నిర్మాత: బిచ్చు నాయక్
సంగీతం: మణిశర్మ
రచయిత: రసూల్ భాయ్
ఐ.ాూా: పవన్
కాస్ట్యూమ్స్: రిచితా రాయ్
డైరెక్షన్ టీమ్ : రబ్బానీ, బాల ప్రసాద్
ఎటఇా : అజయ్
జ+: ఆర్ట్‌వర్క్స్ ,
ాాా : పాల్ పవన్
మార్కెటింగ్ : వంశీ కృష్ణ (సినీ డిజిటల్)

## బాధలో ఉన్నప్పుడు గుర్తొచ్చే మొదటి వ్యక్తి ఆయనే: అనుపమ పరమేశ్వరన్



నటి అనుపమ పరమేశ్వరన్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి పలు ఆసక్తికర విషయాలను ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. తాను కష్టకాలంలో ఉంటే.. సినీ పరిశ్రమ నుంచి ఇద్దరు హీరోలు ఎంతో అండగా నిలుస్తారని వెల్లడించారు. తాను బాధలో ఉన్నప్పుడు గుర్తుకొచ్చే మొదటి పేరు మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ అని తెలిపారు."నేను డల్‌గా ఉన్న ప్రతిసారీ దుల్కర్ నుంచి నాకు మెసేజ్ వస్తుంది. నేను బాధలో ఉన్న విషయం ఆయనకు ఎలా తెలుస్తుందో అని ఆశ్చర్యపోతుంటాను. అలా దుల్కర్‌తో కాసేపు మాట్లాడితే నా బాధంతా పోతుంది. ఆయన తర్వాత నేను అంతగా నమ్మే మరో వ్యక్తి టాలీవుడ్ హీరో రామ్" అని ఆమె తెలిపారు. ఇదే ఇంటర్వ్యూలో అనుపమ తన గత ప్రేమ కథ గురించి కూడా మాట్లాడారు. మాజీ ప్రియుడి చేతిలో తాను ఎదుర్కొన్న మానసిక వేధింపుల గురించి వివరించారు. "నార్సిసిస్టిక్ అబ్యూస్ (మానసిక వేధింపుల) అనేది చాలా సైలెంట్‌గా జరుగుతుంది. అలాంటి వాళ్లు ఎప్పుడూ ఇతరులను తమ కంట్రోల్‌లో ఉంచుకోవాలని చూస్తారు" అని అనుపమ పేర్కొన్నారు. గతంలో దుల్కర్, అనుపమ కలిసి 'జోమోంటే సువిశేషంగల్' అనే మలయాళ చిత్రంలో నటించారు. ఇక దుల్కర్ సల్మాన్ నటించిన తాజా చిత్రం 'ఐయామ్ గేమ్' సెప్టెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'రామాయణ' ట్రైలర్‌కి చైనాలో అద్భుతమైన స్పందన!



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ' . నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై అంతర్జాతీయ స్థాయిలో భారీ అంచనాలున్నాయి. ముఖ్యంగా చైనాలో ఈ చిత్రానికి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఇటీవల విడుదలైన ట్రైలర్‌ను చూసిన చైనా ప్రేక్షకులు హాలీవుడ్, చైనీస్ భారీ చిత్రాలతో దీన్ని పోలుస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు.రామాయణ ట్రైలర్ చైనాలో విడుదలైన కొన్ని గంటల్లోనే పది లక్షలకు (ఒక మిలియన్) పైగా వ్యూస్ సాధించింది. సినిమా విజువల్స్, మేకింగ్ బాగున్నాయంటూ వేల సంఖ్యలో నెటిజన్‌లు కామెంట్లు పెడుతున్నారు. అలాగే కొందరు చైనా ప్రేక్షకులు.. ఈ చిత్రాన్ని హాలీవుడ్ భారీ ఎపిక్ సినిమా 'ది ఒడిస్సీ'తో పోల్చుతున్నారు. సినిమాలోని విజువల్ ఎఫెక్ట్స్ ఆకర్షిస్తున్నాయని పోస్ట్‌లు పెడుతున్నారు. ఇక, ఈ చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా స్టార్ హీరో యశ్ నటిస్తున్న విషయం తెలిసిందే. సన్నీ దియోల్, అరుణ్ గోవిల్, లారా దత్తా, రకుల్ ప్రీత్ సింగ్, వివేక్ ఒబెరాయ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ సినిమా మొదటి భాగం ఈ ఏడాది దీపావళి కానుకగా,

# ‘విశ్వనాథ్ ఌ సన్స్’ సినిమాకి నిజమైన హీరోలు ప్రేక్షకులే: మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్

### ‘విశ్వనాథ్ ఌ సన్స్’ సినిమాపై ప్రేమను కురిపిస్తున్న ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు: కథానాయకుడు సూర్య

జన తెలంగాణ సినిమా

తమిళ అగ్ర కథానాయకుడు సూర్య నటించిన తాజా చిత్రం ‘విశ్వనాథ్ ఌ సన్స్’. ప్రతిభ గల దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మమితా బైజు కథానాయికగా నటించారు. రాధిక శరత్‌కుమార్, రవీనా టాండన్ కీలక పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు.

సహజమైన హాస్యం, సున్నితమైన భావోద్వేగాలతో హృదయాన్ని హత్తుకునే కుటుంబ కథా చిత్రంగా ఆగస్టు 14, 2026న థియేటర్లలో అడుగుపెట్టిన ‘విశ్వనాథ్ ఌ సన్స్’ సినిమాకి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రధాన తారాగణం అద్భుతమైన నటన, వెంకీ అట్లూరి రచనలోని బలం, సాంకేతిక నిపుణుల పనితీరు.. ఇలా అన్ని అంశాలు చక్కగా కుదిరి ‘విశ్వనాథ్ ఌ సన్స్’ను గొప్ప చిత్రంగా మలిచాయి. అందుకే ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిస్తూ, వసూళ్ళ వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం, హైదరాబాద్ లోని ఐటీసీ కోహినూర్ లో సక్సెస్ ప్రెస్ మీట్ నిర్వహించి తమ సంతోషాన్ని పంచుకోవడంతో పాటు, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకులు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొనడం విశేషం.



ఈ వేడుకలో ప్రముఖ దర్శకులు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. “అందరికీ నమస్కారం. ఈ కథ విన్నప్పటి నుంచే, ఈ సినిమా నా హృదయానికి చాలా దగ్గరైంది. ఇలాంటి సమయంలో ఒక కుటుంబ కథా చిత్రం చేసి, దానిని విజయవంతం చేసినందుకు చిత్ర బృందం మొత్తానికి అభినందనలు. నేను సూర్య గారితో ఒక సినిమా చేయాలి. ఆయనకు నచ్చే కథ ఇంకా చెప్పలేకపోయాను(నవ్వుతూ). త్వరలోనే మేమిద్దరం కలిసి పని చేస్తామని నమ్ముతున్నాను. నా సతీమణి సూర్య గారికి పెద్ద ఫ్యాన్. సూర్య గారితో సినిమా చేయమని రిక్వెస్ట్ కాదు, డిమాండ్ చేస్తున్నారు. సాధారణంగా సినిమా షూటింగ్ లకు పెద్దగా వెళ్ళరు. అలాంటిది సూర్య గారి మీద అభిమానంతో ఈ సినిమా సెట్ కి వెళ్ళి, సూర్య గారితో ఫోటో దిగారు. ఆడవాళ్లు అంత గమ్మున ఇష్టపడరు. కానీ, ఇష్టపడితే మాత్రం జీవితాంతం వదిలిపెట్టరు. అలాంటి హీరోలు అతికొద్ది మంది ఉంటారు. అందులో సూర్య గారు ఒకరు. ఇండియాలో ఇద్దరే హీరోలకు వయసు వెనక్కి వెళ్తుంది. ఒకళ్ళు సూర్య గారు, ఇంకొకళ్ళు మహేష్ బాబు గారు. గజినీలో సూర్య గారు పోషించిన సంజయ్ రామస్వామి పాత్ర.. తమిళ ప్రేక్షకులకు మాత్రమే కాదు, తెలుగు ప్రేక్షకులకు కూడా చాలా దగ్గరైన పాత్ర. కొన్ని పాత్రలు మనతో పాటు దశాబ్దాల పాటు ప్రయాణిస్తాయి. అలాంటి పాత్ర అది. హిందీ గజినీ చేసిన సమయంలో ‘నేను సూర్యను మ్యాచ్ చేయలేకపోయాను’ అని స్వయంగా అమీర్ ఖాన్ గారు ఒప్పుకున్నారు. జల్సా సినిమా చేసేటప్పుడు ఈ విషయం నాకు అల్లు అరవింద్ గారు చెప్పారు. ఆ లుక్ ని మళ్ళీ తీసుకురావడం కోసం వెంకీ పడిన కష్టానికి, అది రాయడంలో గానీ, తీయడంలో గానీ హ్యాట్సాఫ్. వెంకీ చాలా బాగా రాశారు. ఎడిట్ లో చూసిన సమయంలోనే నాకు అనిపించింది.. ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలు భవిష్యత్తులో ఐకానిక్ సీన్స్ గా మిగిలిపోతాయి. ఈ సినిమాలో నాలుగు పిల్లర్స్ ఉన్నాయి. ఒక పిల్లర్ సూర్య గారైతే, ఇంకో పిల్లర్ రాధిక గారు, మూడో పిల్లర్ రవీనా టాండన్ గారు, ఇంకో పిల్లర్ మమితా బైజు గారు. నేను కేజీఎఫ్ చూశాను, అలాగే బయట కూడా నాకు రవీనా గారు తెలుసు. బయట స్ట్రాంగ్ గా, డైనమిక్ లేడీలా కనిపిస్తారు. కానీ, ఇందులో ఆశ్చర్యకర పాత్ర పోషించారు. చాలా సహజంగా నటించారు. చూసే వారికి అది తేలికగా అనిపించవచ్చు కానీ, ఆ పాత్ర పోషించడం ఎంత కష్టమో నాకు తెలుసు. మమితా పాత్రకు తగ్గట్టుగా ఎంతో ఎనర్జిటిక్ గా చేశారు. ఇక సూర్య గారిది చాలా డిఫికల్ట్ క్యారెక్టర్. కొంచెం కూడా ఎక్కువ చేయకూడదు. అలా అండర్ పెర్ఫార్మ్ చేయడం చాలా కష్టం. అలాంటి పాత్రలో సూర్య గారు అద్భుతంగా నటించారు. సూర్య గారి సినిమా నిర్మాణంలో మా ప్రొడక్షన్ పేరు కూడా ఉన్నందుకు సంతోషంగా ఉంది. కానీ, సూర్య గారి సినిమాకి దర్శకుడిగా నా పేరు పడినప్పుడు ఇంకా ఎక్కువ సంతోషిస్తాను. ఒక్క ఏడాది వ్యవధిలో కరుప్పు, విశ్వనాథ్ అండ్ సన్స్ లాంటి రెండు పూర్తి విభిన్న సినిమాలు చేశారు. సూర్య గారు ప్రయాణం మళ్ళీ కొత్తగా మొదలుపెట్టినట్లు అనిపిస్తుంది. మనతో ప్రయాణిస్తున్నారు, మనకు ఎన్నో జ్ఞపకాలు ఇస్తున్నారు. సూర్య గారి నుంచి నేర్చుకోవాల్సింది వినయం. సూర్య తండ్రి గారు (శివకుమార్) అంటే నాకెంతో గౌరవం. సూర్య గారు, కార్తీ గారిని తెలుగు హీరోలుగా భావిస్తాం. ఇప్పుడు తమిళ సినిమా, తెలుగు సినిమా, హిందీ సినిమా అనే హద్దులు లేవు. ఇప్పుడు అన్ని భాషలు కలిపి ఇండియన్ సినిమా అయింది. ప్రపంచ వేదికపై భారతీయ సినిమా సత్తా చాటాల్సిన సమయం ఇది. ఆ దిశగానే మేమందరం పని చేస్తున్నాం. వెంకీ, వంశీ సహా టీమ్ అందరికీ శుభాకాంక్షలు. ఈ సినిమాకి నిజమైన హీరోలు ప్రేక్షకులే. ఈ సినిమాని ఆదరిస్తున్న ప్రేక్షకులకు మా అందరి తరపున కృతజ్ఞతలు.” అన్నారు.

కథానాయకుడు సూర్య మాట్లాడుతూ.. “మీరు చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు చెప్పడానికి మాటలు కూడా సరిపోవడం లేదు. త్రివిక్రమ్ గారు ఈ వేడుకకు రావడం చాలా సంతోషంగా ఉంది. ఆయన రాకతో ఇది మరింత ప్రత్యేకంగా మారింది. త్రివిక్రమ్ గారి ఆశీస్సులు, ప్రేమ, మద్దతు వల్లే ఈ సినిమా సాధ్యమైంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తో నా ప్రయాణాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. నాగవంశీ గారితో మరిన్ని సినిమాలు చేయాలని, మరిన్ని జ్ఞపకాలు మూట కట్టుకోవాలని కోరుకుంటున్నాను. వెంకీ, వంశీ గారు తెలుగువారు. నేను తమిళనాడు, మమితా కేరళ, రవీనా గారు మహారాష్ట్ర. మేమందరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చాము, విభిన్న భాషలు మాట్లాడతాం. అందరం కలిసి ఒక మంచి సినిమా చేశాము. దానిని మీరు ఆదరిస్తున్నారు. ఈ సినిమాపై ప్రేమను కురిపిస్తూ.. ఫ్యామిలీ సినిమాలకు ప్రేక్షకులు మళ్ళీ లైఫ్ ఇచ్చారు. అన్ని ప్రాంతాల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తుంది. ఈ సినిమా పట్ల ప్రేక్షకులు ప్రేమను, గౌరవాన్ని చూపిస్తున్నారు. మా అందరికీ ఫ్యామిలీ జానర్ ఎంత ముఖ్యమో మళ్ళీ తెలియజేసింది ఈ సినిమా. ఫ్యామిలీ సినిమాల విషయంలో త్రివిక్రమ్ గారి స్ఫూర్తి ఎంతో ఉంటుంది. ఇలాంటి గొప్ప సినిమాను అందించిన వెంకీ అట్లూరికి కృతజ్ఞతలు. కొన్ని సినిమాలను వసూళ్లతో కొలవలేము. ప్రేక్షకులు పొందిన అనుభూతిలోనే ఈ సినిమా అసలు విజయం దాగుంది. వెంకీ రచనకు హ్యాట్సాఫ్. అలాగే తెలుగు ప్రేక్షకులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు.” అన్నారు.

నటి రవీనా టాండన్ మాట్లాడుతూ.. “విశ్వనాథ్ ఌ సన్స్ సక్సెస్ వేడుకలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాపై ప్రేమను కురిపిస్తూ, ఇంతటి విజయానికి కారణమైన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. వెంకీ అట్లూరి గొప్ప దర్శకుడు. వినయంగా, ప్రేమగా ఉంటూ అందరి నుంచి మంచి అవుట్ పుట్ రాబట్టుకుంటూ ఉంటారు. భావోద్వేగాలతో నిండిన అద్భుతమైన సినిమా ఇది. ఇలాంటి గొప్ప సినిమాను అందించిన దర్శకుడు వెంకీకి అభినందనలు. ఈ షూటింగ్ ఒక పిక్నిక్ లాగా, ఎంతో సరదాగా జరిగింది. సూర్య గారికి ఎంతో క్రేజ్ ఉంది. కేవలం ఆయనను కలవడం కోసమే నా ఫ్రెండ్స్ మూవీ సెట్స్ కి వచ్చేవారు. రాధిక గారితో కలిసి నటించడం అదృష్టంగా భావిస్తున్నాను. అందరికీ వెన్నుముకలా నిలిచి, ఇంత మంచి సినిమాని అందించిన నాగవంశీ గారికి అభినందనలు.” అన్నారు.

దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ.. “ముందుగా ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. ఈ కథ రాసినప్పుడు ట్రెండ్ ఇది కాదు. యాక్షన్, డార్క్ హ్యూమర్, హారర్, డివోషనల్ లాంటి సినిమాల ట్రెండ్ నడుస్తుంది. ఇలాంటి సమయంలో ఫ్యామిలీ సినిమా చేస్తానంటే, ఎవరైనా నిరుత్సాహ పరుస్తారు. కానీ, వంశీ గారు అలా చేయలేదు. త్రివిక్రమ్ గారు కూడా నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. ఆయన మద్దతు లేకుండా ఇది సాధ్యమయ్యేది కాదు. త్రివిక్రమ్ గారు ఎప్పుడైతే ఈ సినిమాను తనది అనుకున్నారో, ఆ తర్వాత అన్నీ వాటంతట అవే కుదిరాయి. మొదటి రోజుతో పోలిస్తే, రెండో రోజు రెట్టింపు వసూళ్ళు వస్తున్నాయని డిస్ట్రిబ్యూటర్లు చెప్పడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. 30 శాతం, 40 శాతం వసూళ్లు పెరగడం నేను విన్నాను. కానీ, వసూళ్ళు రెట్టింపు అవ్వడం నా కెరీర్ లో మొదటిసారి చూస్తున్నాను. అందరూ నేను బాగా రాశానని అంటున్నారు. కానీ, సూర్య గారు ఈ సినిమాని భుజాల మీద మోశారు. ఈ వసూళ్ళ ఘనత అంతా ఆయనకే దక్కుతుంది. ఈ సినిమాలో భాగమైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు.” అన్నారు.

ఈ కార్యక్రమానికి చిత్ర పంపిణీదారులు హాజరై, సినిమా సాధిస్తున్న భారీ వసూళ్లపై సంతోషం వ్యక్తం చేశారు. అలాగే నటులు సునీల్ రెడ్డి, వైవా హర్ష, ఫైట్ మాస్టర్ వెంకట్ తదితరులు పాల్గొని చిత్ర విజయం పట్ల తమ ఆనందాన్ని పంచుకున్నారు.

# ‘హుషార్ పిట్టలు’ సక్సెస్ అవ్వడంతో టీం అంతా సంతోషంగా ఉంది.. విజయోత్సవ వేడుకలో ప్రముఖ నిర్మాత డా. సురేష్ బాబు

### ‘హుషార్ పిట్టలు’ టీంని చూస్తే ఎంతో గర్వంగా ఉంది.. విజయోత్సవ వేడుకలో ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్

జన తెలంగాణ సినిమా

అన్ష్, వాసవి గణేషన్ జంటగా రూపొందిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం ‘హుషార్ పిట్టలు’. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మించిన ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. ఈ సినిమాని ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిలింస్ సంస్థలు ఆగస్ట్ 15న భారీ ఎత్తున విడుదలైంది. గత నాలుగైదు రోజులుగా వేస్తున్న ప్రీమియర్లకు ఆల్రెడీ అద్భుతమైన స్పందన వచ్చింది. ఇక సినిమా రిలీజ్ అయిన తర్వాత సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఈ క్రమంలో ఆదివారం నాడు సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత డి. సురేష్ బాబు, బెక్కం వేణుగోపాల్ గార్లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో..ప్రముఖ నిర్మాత డి. సురేష్ బాబు మాట్లాడుతూ .. “హుషార్ పిట్టలు’ సినిమాని ఇప్పటి వరకు లక్ష మంది చూశారు. దాదాపు కోటి ముప్పై లక్షల గ్రాస్ వచ్చింది. కంటెంట్ బాగుంటే ఆడియెన్స్ సినిమాని చూస్తారు. ప్రీమియర్ల నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. టీజర్, ట్రైలర్ ద్వారా మంచి బజ్ ఏర్పడింది. సక్సెస్ అవ్వడంతో టీం అంతా సంతోషంగా ఉంది. చాలా ఏళ్లకి మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్‌కి బ్రేక్ వచ్చింది. ఇంకా పది, ఇరవై లక్షల మంది సినిమాని చూస్తే టీంకు లాభాలు వస్తాయి. కంటిన్యూగా పబ్లిసిటీ చేయండి. కోరుకున్న విజయం దక్కుతుంది.బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ .. ‘ఎన్నో చిన్న చిత్రాలు తీసి సక్సెస్‌ను చూశాను. మళ్లీ ఈ ‘హుషార్ పిట్టలు’ మూవీని అందరితో కలిసి థియేటర్లో చూసి, ఆ సక్సెస్‌ను చూడటం ఆనందంగా అనిపించింది. అన్ని థియేటర్లు హౌస్ ఫుల్స్ అయ్యాయి. కంటెంట్ బాగుంటే కచ్చితంగా మంచి రెస్పాన్స్ వస్తుంది. ఈ చిత్రంలో స్టార్స్ లేకపోయినా.. స్టార్ హీరో సినిమాకు వచ్చినంత రెస్పాన్స్ వచ్చింది. ‘హుషార్ పిట్టలు’ టీంని చూస్తే ఎంతో గర్వంగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా మూడు వందల థియేటర్లో రిలీజ్ చేశాం. ఆల్రెడీ 25 సెంటర్లో స్క్రీన్స్ పెంచాం. ఇప్పటి వరకు కోటి ముప్పైఆరు లక్షల గ్రాస్ వచ్చింది. సినిమాని ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షకులకు, ఈ జర్నీలో సపోర్ట్ చేసిన మీడియాకి థాంక్స్’ అని అన్నారు.దర్శకుడు భిక్షు మాట్లాడుతూ .. ‘కంటెంట్ ఈజ్ కింగ్ అని మళ్లీ మా ‘హుషార్ పిట్టలు’ నిరూపించింది. మాకు ఈ జర్నీలో సహకరించిన మీడియాకి థాంక్స్. మాకు ఇంత విజయాన్ని అందించిన ప్రేక్షకులకు థాంక్స్’ అని అన్నారు.నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ .. “హుషార్ పిట్టలు’ సినిమా సక్సెస్ అవ్వడం అవ్వడం ఆనందంగా ఉంది. మా జర్నీ ఈ రామానాయుడు స్టూడియో నుంచి ప్రారంభం అవ్వడం, సక్సెస్ కొట్టడం సంతోషంగా ఉంది. సురేష్ బాబు గారి చేతులు పడితే సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది. బెక్కం సార్, సురేష్ బాబు సార్ మాకు ఎంతో సపోర్ట్ చేశారు. మంచి సినిమా తీశాం. ఇలాంటి చిన్న చిత్రాలు ఇంకా ముందుకు వెళ్లాలి. మేం ఆడియెన్స్‌కి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం. మా సినిమా ముమ్ముందు మరింత విజయం సాధించాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు.అన్ష్ మాట్లాడుతూ .. ‘డెబ్యూతోనే ఇంత మంచి విజయం దక్కడం ఆనందంగా ఉంది. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. సినిమా తీయడం సులభం. కానీ రిలీజ్ చేయడం కష్టం. మా మూవీని నమ్మి రిలీజ్ చేసిన సురేష్ బాబు గారికి థాంక్స్. అయ్యప్ప స్వామి రూపంలో సురేష్ బాబు గారు వచ్చి మా అందరినీ ఆశీర్వదించినట్టుగా అనిపిస్తుంది. ఈ జర్నీలో నాకు సపోర్ట్ చేసిన అమ్మానాన్నలకు థాంక్స్. టీజర్ చూసి రాఘవేంద్రరావు గారి టీం నుంచి ఆఫర్ ఇచ్చారు. ఇక వంద శాతం కష్టపడి పని చేస్తాను. ముమ్ముందు అద్భుతమైన కథల్ని అందిస్తాను’ అని అన్నారు.వాసవి గణేశన్ మాట్లాడుతూ .. ‘అమ్మ లాంటి డైరెక్టర్, నాన్న లాంటి నిర్మాత దొరకడం నా అదృష్టం. ‘హుషారు పిట్టలు’ చిత్రంతో నాకు ఎంతో మంది అన్నయ్యలు దొరికారు. సాయి అన్న నన్ను ఎంతో కేరింగ్‌గా చూసుకున్నారు. భాను అన్న, నవీన్ అన్న, లక్కీ అన్న నన్ను బాగా చూసుకున్నారు. ఆర్టిస్టులంతా నన్ను ఎంతో సపోర్ట్ చేశారు. చరణ్ అర్జున్ సర్, చిరంజన్ సర్ వల్లే ఇంత అద్భుతమైన స్పందన వస్తోంది. అన్ష్‌తో వర్క్ చేయడం ఆనందంగా ఉంది. ఈ జర్నీలో నాకు సపోర్ట్ చేసిన నా ఫ్యామిలీకి థాంక్స్’ అని అన్నారు.చరణ్ అర్జున్ మాట్లాడుతూ .. ‘థియేటర్లో ప్రేక్షకుల రెస్పాన్స్ చూసి షాక్‌లో ఉన్నాను. ఇది నా సినిమానేనా? అని కలలో ఉండిపోయాను. నా సక్సెస్‌ను



అందరూ సెలెబ్రేట్ చేస్తున్నారు. చరణ్ అర్జున్ ఇచ్చిన పాటలు, ఆర్ఆర్ బాగున్నాయ్ అని నా ఇతర చిత్రాల దర్శకులు కూడా కేక్ తీసుకు వచ్చి సెలెబ్రేషన్స్ చేస్తున్నారు. అడల్ట్ కంటెంట్ ఉందని ఎవరైనా చెప్తే నమ్మకండి. సెన్సార్ వాళ్లు యూ/ఎ సర్టిఫికేట్ ఇచ్చారు. ఫ్యామిలీతో కలిసి ఈ మూవీని చూడండి.’ అని అన్నారు.కెమెరామెన్ రుద్రసాయి మాట్లాడుతూ .. “హుషార్ పిట్టలు’ సక్సెస్ అనేది టీం ఎఫర్ట్. తెర వెనకాల ఎంతో మంది కష్టపడ్డారు. నా ఫ్రేమ్ గానీ, నా వర్క్ గానీ బాగుందంటే అది నా టీం వల్లే. చరణ్ అన్న సాంగ్‌కి సినిమాటోగ్రఫీ చేయడం ఆనందంగా ఉంది. మా సినిమాకి బెక్కం సార్ చేసిన సపోర్ట్ ఎప్పటికీ మర్చిపోలేం. నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్’ అని అన్నారు.లిరిక్ రైటర్ చిరంజన్ మాట్లాడుతూ .. “కంటెంట్ అనేది కింగ్ అయితే.. హిట్ అనే గిఫ్ట్‌ని ఆడియెన్స్ ఇస్తారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నేను రాసిన పాటలు, అందులోని లైన్స్ గురించి చాలా మంది పాడుతున్నారు. నాకెంతో సంతోషంగా ఉంది’ అని అన్నారు.నటుడు గోవర్దన్ మాట్లాడుతూ .. “హుషార్ పిట్టలు’ టీజర్ చూసి అందరూ విమర్శించారు. అలా విమర్శించిన వారే సినిమా చూసి మెచ్చుకుంటున్నారు. నా 25 ఏళ్ల కెరీర్‌లో ఎన్నో అవకాశాల్ని కోల్పోయాను. నా కెరీర్‌లో ‘హుషార్ పిట్టలు’ మైలు రాయి లాంటి చిత్రంగా నిలుస్తుంది’ అని అన్నారు.నటుడు రమేష్ మాట్లాడుతూ .. “హుషార్ పిట్టలు’ సినిమాని ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్. ఈ జర్నీలో సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్’ అని అన్నారు.ఈ సక్సెస్ మీట్‌లో ఇతర ఆర్టిస్టులు సునీత మనోహర్, అంజి వల్లుమాన్, ప్రణీత, భాను, బాలు తదితరులు పాల్గొన్నారు.తారాగణం : వాసవి గణేశన్, అన్ష్, గోవర్ధన్, సునీత మనోహర్, రమేష్, అంజి వల్లుమాన్ తదితరలు

సాంకేతిక సిబ్బంది:
సమర్పణ : పద్మమ్మ, డీ.ఎ.+ స్టూడియోస్
బ్యానర్: రుద్ర క్రాంతి పిక్చర్స్
విడుదల : ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్
నిర్మాత: కె. వెంకట్ యాదవ్
దర్శకుడు: బిక్షు
సంగీతం: చరణ్ అర్జున్
ఎడిటర్: మార్తాండ్ కె వెంకటేష్
సినిమాటోగ్రఫీ: రుద్ర సాయి

# రష్మిక కామెంట్ నా వ్యక్తిత్వాన్ని మార్చదు..: యశ్



నటి రష్మిక గతంలో తనపై చేసిన ఓ కామెంట్‌పై పాన్ ఇండియా స్టార్ యశ్ స్పందించారు. 2017లో ఓ ఇంటర్వ్యూలో రష్మిక.. యశ్‌ను ఉద్దేశించి ‘మిస్టర్ షో ఆఫ్’ అని కామెంట్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై యశ్ తనదైన శైలిలో తాజాగా బదులిచ్చారు.“ఆమె ఏ ఉద్దేశంతో అలా అన్నారో నాకు తెలియదు. అప్పట్లో తను ఇండస్ట్రీకి కొత్త. కొన్ని టీవీ షోలలో యాంకర్లు 3-4 ఆప్షన్లు ఇచ్చి ఏదో ఒకటి ఎంచుకోమంటారు. ఆ ఆప్షన్లలో నాకు ఇది సరిపోతుందని రష్మిక భావించి ఉండొచ్చు. నేను మాత్రం పెద్దగా పట్టించుకోలేదు. ఎవరి అభిప్రాయం వాళ్లది. అయినా, ఒకరి అభిప్రాయం నా వ్యక్తిత్వాన్ని ఎప్పటికీ నిర్ణయించలేదు. ఇతరుల దృష్టికోణాన్ని బట్టి నా క్యారెక్టర్ మారదు” అని యశ్ స్పష్టం చేశారు. అలాగే తన అభిమానులను ఉద్దేశించి.. “సహ నటీనటులను గౌరవించని వారు నా అభిమానులు కారు” అని చెప్పారు. ఇక, రష్మిక వ్యాఖ్యలపై అప్పట్లో యశ్ ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో ట్రోల్ చేయడంతో.. ఆమె బహిరంగంగా క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే.ప్రస్తుతం యశ్ ‘టాక్సిక్’ సినిమా విడుదలకు సిద్ధమవుతున్నారు. ఇటీవల విడుదలైన ట్రైలర్‌లోని కొన్ని సన్నివేశాలపై వస్తున్న విమర్శలకు యశ్ బదులిస్తూ.. “నేను అశ్లీలతను ప్రోత్సహించను. ఇది ఇప్పటి యువత కోసం తీసిన సినిమా” అని వివరణ ఇచ్చారు. ఈ చిత్రం ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో పాటు నితేశ్ తివారీ తెరకెక్కిస్తోన్న భారీ చిత్రం ‘రామాయణ’ లో యశ్ రావణుడిగా నటిస్తున్నారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775